

# అంతుచిక్కని నిర్మాణ అనుమతి

మారియన్ -బల్గేరియా

బల్గేరియాలో ఎలాంటి భవనాన్ని నిర్మించడానికైనా, నిర్మాణ అనుమతి అవసరం. భవనా లను నిర్మించుటకు అవసరమైన నిర్మాణ అనుమతిని, ఆ పట్టణ అధికారులు జారీ చేస్తారు.

సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చి నాయకులు , దేశ రాజధాని సోఫియాలో ఒక పెద్ద చర్చిని ప్రారంభించాలని ప్రణాళిక వేసినందున,నిర్మాణము యొక్క అనుమతి కొరకు, ఆ పట్టణ ప్రధాన ఆర్కిటెక్ట్ (భవన నిర్మాణ ప్రణాళిక వేయు వ్యక్తి) సంతకం అవసరమైనది.

ఆయనను వ్యక్తిగతంగా కలవడానికి అపాయింట్మెంట్ తీసుకోవలసి వచ్చింది. ప్రజలకు అయితే ఆయన ప్రతిరోజూ అందుబాటులో ఉండేవారు కాదు. నిర్మాణ అనుమతులపై సంతకం చేయడానికి ఆయన నెలలో ఒక రోజు మధ్యాహ్నం మాత్రమే తన కార్యాలయానికి వచ్చేవారు. అంతేకాకుండా, అపాయింట్మెంట్లను కేవలం ఫోన్ ద్వారా మాత్రమే షెడ్యూల్ చేయవలసియున్నది. వ్యక్తిగతంగా అపాయింట్మెంట్లు తీసుకోవడానికి అనుమతి లేదు.

ఆ పట్టణ ప్రధాన ఆర్కిటెక్ట్ యొక్క సెక్రటరీకి ఫోన్ చేసి అపాయింట్మెంట్ తీసుకోవలసిన బాధ్యత బల్గేరియాలోని సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చి ఆఫీసు సెక్రటరీ అయిన ఐవాపై, పడింది. ఈ పని అంత సులభం కాదు. ఐవా మొదటి నెలలో ఫోన్ చేసినప్పుడు, లైన్ నిరంతరం బిజీగా వచ్చింది. రెండవ నెలలో లైన్ ఖాళీగానే ఉంది, కానీ ఎవరూ ఫోన్ తీయలేదు. మూడవ మరియు నాలుగవ నెలల్లో, మళ్ళీ లైన్ బిజీగానే వచ్చింది.

చివరకు, బల్గేరియాలోని ఎడ్వెంటిస్ట్ చర్చి ప్రెసిడెంట్, పరిస్థితిని స్వయంగా వివరించడానికి ప్రధాన ఆర్కిటెక్ట్ ఆఫీసుకి వెళ్లారు. "ఇక్కడికి రావడం ద్వారా మీరు అపాయింట్మెంట్ పొందలేరు, మీరు ఫోన్ చేయాల్సి ఉంటుంది." " అని ప్రధాన ఆర్కిటెక్ట్ సెక్రటరీ అన్నారు.

అప్పుడు, ఎడ్వెంటిస్ట్ చర్చి ప్రెసిడెంట్, ప్రధాన ఆర్కిటెక్ట్ ఆఫీసు నుండే ఐవాకు ఫోన్ చేసి, "నేను ఆర్కిటెక్ట్ ఆఫీసు లోనే ఉన్నాను. దయచేసి ఇప్పుడే ఆయన సెక్రటరీకి ఫోన్ చేయండి," అని చెప్పారు. ఐవా పదే పదే ఫోన్ చేసింది, కానీ ఎవరూ సమాధానం

ఇవ్వలేదు. ఫోన్ మోగుతూనే ఉంది. ప్రెసిడెంట్ ఆ శబ్దాన్ని వినగలిగారు. సెక్రెటరీ కూడా వినగలిగారు. కానీ ఎవరూ ఫోన్ ఎత్తలేదు.

విసుగు చెందిన , ఐవా ప్రెసిడెంట్ కి ఫోన్ చేసి ఇలా అంది:

"దయచేసి మీరే స్వయంగా ఆమెకు ఫోన్ చేయండి."దాంతో, ఆయన అలాగే చేశారు. సరిగ్గా సెక్రెటరీ కళ్ళ ముందే నిలబడి, ఆయన ఆమె ఆఫీసు నంబరుకు ఫోన్ చేశారు, కానీ ఆమె సమాధానం ఇవ్వలేదు.

అప్పుడే, తమ భూమిని వేరే ఎవరో కొనుగోలు చేయాలని చూస్తున్నారేమోనని ఎడ్వెంటిస్ట్ లకు అనుమానం కలగడం మొదలైంది. 'సోఫియా లో వెస్ట్ సెవెంత్ డే ఎడ్వెంటిస్ట్ చర్చ్ కోసం వారు కొనుగోలు చేసిన ఆ స్థలం అత్యంత విలువైనది---అది ఒక సబ్ వే స్టేషన్ యొక్క భూగర్భ ప్రవేశ ద్వారం పక్కనే ఉంది. భవిష్యత్తులో నిర్మించబోయే ఆ చర్చికి ఒక వైపున ఒక పెద్ద షాపింగ్ సెంటర్ ఉంది. మరో వైపున ప్రధాన ట్రామ్ మార్గం ఉంది. ఎడ్వెంటిస్ట్ లు విసిగిపోయి, ఆ భూమిని తక్కువ ధరకు అమ్మేస్తారేమోనని ఎవరో ఆశించి ఉంటారని అనిపించింది.

ఎడ్వెంటిస్ట్ లు తమ చర్చి భవనం కోసం ఎంతో ఆవేదనతో ప్రార్థించడం మొదలుపెట్టారు. వారు 25 ఏళ్ల పాటు ప్రార్థించారు. చివరగా, సోఫియా లో ఒక కొత్త ప్రధాన ఆర్కిటెక్ట్ బాధ్యతలు స్వీకరించారు, ఎడ్వెంటిస్ట్ లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న భవన నిర్మాణ అనుమతి పత్రంపై సంతకం చేశారు.

13వ సబ్బాతు కానుకలను, క్వార్టర్లీ మిషన్ ప్రాజెక్టు కానుకలు అని కూడా పిలుస్తారు. ఈ కానుకల సహాయంతో, అక్టోబర్ 2024లో బల్గేరియా రాజధానియైన సోఫియాలో ఎడ్వెంటిస్ట్ చర్చి నిర్మాణం ప్రారంభమైంది.

"25 ఏళ్లుగా మేము చేసిన ప్రార్థనలు ఫలించినందుకు మాకు చాలా సంతోషంగా ఉంది," అని ఆ చర్చి యొక్క ప్రధాన సంఘ పెద్ద యైన మారియన్ అన్నారు.

2020 మొదటి త్రిమాసము యొక్క 13 వ సబ్బాతు కానుకల మద్దతుతో సోఫియా వెస్ట్ సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ చర్చి నిర్మాణంలో ఉన్నది. ఈ త్రిమాసములో, బల్గేరియాలో యేసు త్వరలో రానైయున్న శుభవార్తను ప్రచురము చేయడానికి మీరు సహాయం చేయవచ్చు. కానుకలో కొంత భాగం, సోఫియాలోని అద్దె భవనం నుండి దాని స్వంత భవనంలోకి మారే 'కలర్‌ఫుల్ హోప్' అనే సెవెంత్-డే ఎడ్వెంటిస్ట్ కిండర్‌గార్టెన్‌కు వినియోగించబడుతుంది. ధారాళముగా మీరు సమర్పించుచున్న కానుకలను బట్టి మీకు మా కృతజ్ఞతలు.